01 page 11_01 page 11.qxd 10-03-2026 PM 11:22 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
11 మార్చి 2026 బుధవారం పేజీలు 4

# ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి - మంత్రి టి.జి. భరత్



**కర్నూలు, హాస్పిటల్ మార్చి 10: ప్రభాతవార్త :** ప్రభుత్వం అందిస్తున్న వైద్య సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యం పట్ల ముందస్తు జాగ్రత్తలు చాలా అవసరమని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ అన్నారు. మంగళవారం ఉదయం కర్నూలు ఏక్యాంప్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం ఏర్పాటు చేసిన హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించే ఈ టీకాను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నదని తెలిపారు. సాధారణంగా నాలుగు వేల రూపాయల ఖరీదు చేసే ఈ టీకా పూర్తిస్థాయి పరీక్షలు అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందని, దీనికి సుమారు 96 శాతం విజయ వంతమైన ఫలితాలు ఉన్నాయని చెప్పారు. జిల్లాలో సుమారు 30 వేల మంది బాలికలకు ఈ టీకా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమ, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న.. ఇసుకసురులు..!


- మండలంలో జోరుగా అక్రమ ఇసుక రవాణా
- అధికార పార్టీ నాయకులే సూత్రధారులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- పదిరోజులకు ట్రాక్టర్‌కు రూ.20 వేలు ఒప్పందం
- మన ఇసుక, మన ట్రాక్టర్, మన ప్రభుత్వం

2లో



**నందవరం, మార్చి 10, ప్రభాతవార్త:** మండలంలోని ఇసుక దందాకు అడ్డు అదుపలేకుండా పోయింది. అధికార పార్టీ అండదండలతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. మండలంలోని నది కైరవడి, గంగవరం, పెద్దకొత్తిలి, చిన్న కొత్తిలి, నాగలదిన్నె, గురజాల గ్రామాల తుంగభద్ర నది నుంచి ఇసుక దోపిడి మళ్లి జోరుగా సాగుతుంది. పగలు రాత్రి లేకుండా తుంగ భద్ర నది నుంచి తవ్వకాలు చేపడుతూ ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. వారం రోజులుగా యద్దేచ్ఛగా ఇసుకను అ క్రమంగా తరలిస్తున్నా అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహారిస్తుండడం గమనార్హం. రాత్రి పగలు రోడ్డుపై ఇసుక...

# ఎక్సైజ్‌శాఖ.. ఏం చేస్తోంది..!?



రాష్ట్రంలో మద్యం సిండికేట్లు, రాజకీయ నాయకులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాల నిర్వాహకులు, బెల్టుషాపుల నిర్వాహకులు, కల్తీ దుకాణా యజమానులు, ఎక్సైజ్ అధికారుల మధ్య ఎంతటి అనుబంధం పెనవేసుకుపోయిందో చెప్పేందుకు తాజాగా రాష్ట్రంలో అక్కడక్కడ వెలుగుచూసిన ఘటనలే సాక్ష్యాలు. ఎక్కడో అటవీ, కొండ ప్రాంతాల్లో నాటుసారా తయారు చేస్తుంటే గుర్తించి మరీ దాడులు నిర్వహించే అధికారగణానికి పట్టణంలో నడిబొడ్డున బెల్టు షాపులు ఏర్పాటు చేసుకుని అమ్ముతున్నా కళ్లు మూసుకోవడం విడ్డూరమే అంటున్నారు ప్రజలు. ఎక్సైజ్ అధికారులు, పలుకుబడి ఉన్న రాజకీయ నాయకుల వెన్నుదన్ను లేకుండా ఇది సాధ్యం కాదంట. బెల్ట్‌షాపుల కేంద్రాలు ఎక్సైజ్ అధికారులకు కనిపించక కాదు.. కాసుల (మత్తు) లోనే ఆ దందాకు సహకరించారనేది ఈ దృశ్యాలను చూస్తే స్పష్టమవుతోంది అంటున్నారు ప్రజలు. జిల్లా ఎక్సైజ్ శాఖ యంత్రాంగం కూడ మోనంగా ఉండడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమోతున్నాయి.

**ఎమ్మిగనూరు క్రైం,ప్రభాతవార్త :**

- గ్రామాలు, పట్టణాల్లో యథేచ్ఛగా బెల్టు షాపులు
- తెల్లవారుజామునే తెరుచుకుంటున్న బార్
- మద్యం దుకాణాల్లో వాటర్ ప్యాకెట్లు, బాటిల్, తినుబండారాలు విక్రయాలు
- తూతూమంత్రంగా ఎక్సైజ్ శాఖ తనిఖీలు
- (మామూలు) గా తీసుకుంటున్న ఎక్సైజ్ సిఐ
- ఎక్సైజ్ రాష్ట్ర అత్యున్నత అధికారి విచారిస్తే అవినీతి బట్టబయలు


వివరాలు 2లో



ఎమ్మిగనూరు పట్టణంలో నడిబొడ్డు ప్రాంతాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రభుత్వ యంత్రాంగమంతా రాకపోకలు సాగించే ప్రధాన రహదారుల పక్కనే మద్యం దుకాణాల పక్కనే బెల్టు షాపులు దందా కొనసాగుతుంటే ఎక్సైజ్ శాఖ సిఐ కు కనిపించట్లేదా..? అంటున్నారు ప్రజలు. పట్టణంలో ఎక్సైజ్ స్టేషన్ చూట్టు ముట్టు డాబాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఎక్సైజ్ సీఐ నుంచి సిబ్బంది వరకు నిత్యం అటు వైపుగా రాకపోకలూ సాగిస్తుంటారు. గత కొన్ని నెలలుగా అక్కడ మద్యం సేవిస్తున్నా వారికి తెలియకుండా ఉంటుందా..? అని చర్చించుకుంటున్నారు ప్రజలు.

# వార్త కథనానికి.. స్పందన..!

## : ఆదోని ఎమ్మెల్యే అధికారులతో.. సర్వే నంబర్ 162 పరిశీలన..



**ఆదోని క్రైమ్, మార్చి10, ప్రభాతవార్త:** ఆదోని మండలం మండగిరి పంచాయతీ ఆదోని సర్వే నంబర్ 1621,1622 ఆరకరాల 49 సెంట్లు అనుకుంటున్నారా 367 /1984లో లేఅవుట్ కాబడిన భూమి సర్వే నంబర్ 162 లో 6.49 ఎకరాలు నిబంధనలు ప్రకారం ప్లాట్లుగా వేశా ఇందులో రెవెన్యూ రికార్డులలో క్లెయిమ్ కానీ విస్తీర్ణం భూమి ఉంటుంది అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా వీఆర్వో గోపి, గతంలో తాసిల్దార్ గా పని చేసినటువంటి రమేష్ వీరిద్దరు పై కథనానికి వార్త కథనానికి స్పందించిన ఎమ్మెల్యే పార్థసారథి,ఆదోని సబ్ కలెక్టర్ ఇంచార్జి అజయ్ కుమార్, తాసిల్దార్ శేషపాణి, డిప్యూటీ తాసిల్దార్ బాబు, వీఆర్వో రాజశేఖర్ గౌడ్ .లేఅవుట్ కాబడిన భూమిని పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదిక అందజేస్తామని సబ్ కలెక్టర్ తెలిపారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు



**కర్నూలు మున్సిపల్, మార్చి 10, ప్రభాతవార్త:** మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అవినీతి నిరోధకశాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన తనిఖీల్లో భాగంగా కర్నూలు మున్సిపల్ కార్యాలయంలో రికార్డులను తనిఖీచేయడం జరిగిందని ఏసీబీ అధికారులు తెలిపారు. ముఖ్యంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడంతో పాటు టిడిఆర్ బాండ్ల జారీలో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు వచ్చాయన్నారు. అలాగే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం లేదనే ఆరోపణలు వచ్చాయన్నారు. అందులో భాగంగా రికార్డులను సోదా చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏసీబీ సిఐలు రాజా ప్రభాకర్, శ్రీనివాసులు, కృష్ణయ్య, సుబ్బరాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొనా న్నరు.

# మున్సిపాలిటీలకు.. స్పెషలాఫీసర్లు..!

**: కర్నూలు మున్సిపాలిటీకి కలెక్టర్ ఆదోని, నంద్యాల మున్సిపాలిటీలకు జాయింట్ కలెక్టర్లు ఉమ్మడి కర్నూలు జిల్లాలో 9 మున్సిపాలిటీలకు 9 మంది స్పెషల్ ఆఫీసర్లు**

**కర్నూలు, మార్చి 10, ప్రభాతవార్త :** ప్రస్తుతం కొనసాగుతున్న మునిసిపాలిటీల పాలకమండలిల గడువు పూర్తవుతుండడంతో ఆయా స్థానాల్లో ప్రభుత్వం స్పెషలాఫీసర్లను నియమించింది. ఆ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్రంలోని 81 మున్సిపాలిటీల పాలకమండలి గడువు పూర్తవుడడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అదే క్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో 9 మున్సిపాలిటీల గడువు పూర్తవుతుంది. దీంతో స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ గా కర్నూలు జిల్లా కలెక్టర్ ను స్పెషల్ ఆఫీసర్ గా నియమించారు. నంద్యాల, ఆళ్లగడ్డ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీలకు జాయింట్ కలెక్టర్ లను స్పెషల్ ఆఫీసర్లు గా నియమించారు. అదే క్రమంలో ఆళ్లగడ్డ గ్రేడ్ 2 మున్సిపాలిటీకి డోన్ ఆర్డిఓను ఆత్మకూరు గ్రేడ్ 2 మున్సిపాలిటీకి ఆత్మకూరు ఆర్డీవోను, నందికొట్కూరు గ్రేడ్ 2 మున్సిపాలిటీకి కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను, గూడూరు నగర పంచాయతీకి కర్నూలు ఆర్డీవోను, ఎమ్మిగనూరు స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీకి ఎమ్మిగనూరు ఆర్డీవోను స్పెషలాఫీసర్లుగా ప్రభుత్వం నియమించింది. కాగా ఈనెల 17వ తేదీకి పాలకమండలి గడువు ముగిసిన తరువాత స్పెషల్ ఆఫీసర్ల పాలన ప్రారంభమవుతుంది. సాధారణంగా పాలకమండలిల గడువు పూర్తవుతున్న నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుంది. అయితే ఎన్నికల నోటిఫికేషన్ కు మారుగా స్పెషల్ ఆఫీసర్లను నియమించడం చర్చనీయాంశంగా మారింది. స్పెషల్ ఆఫీసర్లను ఎన్నికలు ఆలస్యం అవుతాయి అనుకున్న నేపథ్యంలోనే నియమిస్తారు. కావున స్పెషలాఫీసర్ల నియామకంతో మునిసిపల్ ఎన్నికలు జాప్యం అవుతాయని చర్చ జరుగుతోంది.

# దానధర్మాలు చేసే కుటుంబం మాది ఒకరి ఆస్తి మాకు అవసరం లేదు

**: చంద్రబాబు వస్తే ధర్మాలు చేసినవి చూపిస్తా**

**డోన్ మార్చి 10 ప్రభాతవార్త :** రాయలసీమలో ఎక్కడ అడిగినా దానధర్మాలు చేసే కుటుంబం బుగ్గన కుటుంబం అని రాయలసీమ ప్రజలకు తెలుసు అని రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు మంగళవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్యాపిలి మండలంలోని పో దొడ్డి గ్రామాల్లో రైతు ద్వారా బుగ్గన రాజారెడ్డి



నాలుగున్నర ఎకరా పొలంని ఆక్రమించు కున్నారని చెబుతూ అలా కాకుండా వారి అనుచరులకు అప్పజెప్పారని చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తే బుగ్గ నా కుటుంబం ఎవరెవరికి దానధర్మాలు చేశాయో వారి వివరాలను చూపిస్తూ వారి దగ్గరికి తీసుకెళ్తా నానని ముఖ్యమంత్రి తెలిపారు బుగ్గన కుటుంబం ఒకరికి సహాయం చేసేదే కానీ ఆక్రమించుకునేది లేదనేది నగ్న సత్యం అన్నారు ఎవరో చెప్పుడు మాటలు విని లేనిపోని విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని విమర్శించారు

# ప్రేమ కథకు.. విషాదాంతం..!

**: ప్రేమకు కులం అడ్డుకాదని నమ్మి వివాహం చేసుకున్న యువజంట**
**: ప్రియుడు ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతుండగా.. ప్రియురాలు ఉరివేసుకుని మృతి**



నంద్యాల జిల్లా మహానంది ప్రాంతంలో ఒక ప్రేమకథ విషాదాంతానికి దారి తీసింది. కులాంతర వివాహం చేసుకున్న యువజంట కుటుంబ విభేదాల తో చివరకు ఒకరి ప్రాణాన్ని తీసి, మరొకరిని ఆస్పత్రి పడకపైకి నెట్టాయి.

**మహానంది మార్చి 10 ప్రభాతవార్త :** మహానంది కి చెందిన శివ మరియు స్వప్న ఒకరిని ఒకరు ప్రేమించుకున్నారు. ఇటీవల కులాంతర వివాహం చేసుకున్నారు. అయితే ఈ వివాహానికి యువకుడి తల్లి తీవ్రంగా వ్యతిరేకించినట్లు సమాచారం. కుటుంబంలో ఏర్పడిన వివాదం తో మనస్తాపానికి గురైన శివ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి వెంటనే ఆస్పత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న స్వప్న తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలుస్తుంది. అనంతరం మహానంది సమీపంలోని జనశంకర్ తపోవనం వద్ద ఒక చెట్టుకు ఉరి వేసుకుని ఆమె మృతదేహం కనిపించింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. అయితే ఈ ఘటనపై రెండు కుటుంబాల మధ్య పరస్పర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్వప్నను ప్రియుడు కుటుంబ సభ్యులే హత్య చేసి ఉరివేసి ఉండవచ్చని అమ్మాయి బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు శివ కుటుంబ సభ్యులు మాత్రం స్వప్న బంధువులే ఆమెను చంపి ఉండవచ్చని ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనతో ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. స్వప్న మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రేమకథలో నిజంగా ఏం జరిగింది? ఇది ఆత్మహత్యా.. లేక హత్యా? అన్న మిస్టరీకి సమాధానం చెప్పేది ఇప్పుడు పోస్టుమార్టం నివేదిక మరియు పోలీసుల దర్యాప్తే. ఒకప్పుడు ప్రేమతో ప్రారంభమైన స్వప్న-శివ జీవితం, ఇప్పుడు అనుమానాల మధ్య విషాద గాథగా మిగిలిపోయింది.

# పారిశుద్ధ కార్మికురాలుగా.. టిడిపి జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ

**: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే... ప్రజల ఆరోగ్యంగా ఉంటారు.**



**ఆదోని మార్చి 10 ప్రభాతవార్త :** పారిశుద్ధ కార్మికురాలుగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ. మంగళవారం గుడిసి కృష్ణమ్మ సేవ సైన్యం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం మాత్రికి గ్రామంలో కార్యక్రమం చేపట్టారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ హాజరయ్యారు. గ్రామంలో కృష్ణమ్మ సేవా సైన్యం వాలంటరీ తో కలిసి గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం ముందు అలాగే ప్రభుత్వ పాఠశాల వద్ద ఉన్న డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడికను తొలగించి శుభ్ర పరిచారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల్లో స్వయంగా చీపురు పట్టి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని రోగాలు వారి దారి చేరవని అన్నారు గ్రామాల పరిశుభ్రతతో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని స్వచ్ఛతను అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రత పై అవగాహన పెంపొందించడం లక్ష్యమన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలను జిల్లా అధ్యక్షురాలు దృష్టికి తీసుకువచ్చారు ఇల్లు నిర్మించుకుంటున్నామని బిల్లులు మంజూర ఎలా చర్యలు తీసుకోవాలని కొందరు కోరారు అలాగే ఇటీవల వలస వెళ్లి ప్రమాదానికి గురైన వ్యక్తికి పెన్షన్ మంజూరు చేయాలని ఆమె దృష్టికి తెచ్చారు దీనిపై స్పందించిన గుడిసె కృష్ణమ్మ వెంటనే పంచాయతీ కార్యదర్శి కి సోదరా సర్టిఫికెట్స్ ప్లాట్ బుక్ చేయించి సంబంధిత ధ్రువపత్రం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు గుడిసె శ్రీరాములు కొత్తూరు సర్పంచ్ నాగరాజ్ అంబేద్కర్ సొసైటీ చైర్మన్ జాలమంచి రంగస్వామి మాజీ ఎంపీపీ మురళి మాజీ సర్పంచ్ మాధవ్ బయటికి ఓంకార్ గోపాల్ మాంత్రికముని వెంకటేష్ రామంజి నాగేంద్ర మహదేవ్ సాదిక్ పల్లి రాఘవరెడ్డి బల్లెకల్ బసవరాజు సవరయ్య బంగారు బాబు ఖాసీం అశోక్ చిట్టి వీరేష్ విజయ్ భరత్ తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు ప్రమాదం..!

**: ఎంపీ బస్తిపాటి నాగరాజు చిన్నమ్మ మృతి**

**కర్నూలు మార్చి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు చిన్నాన్న కుటుంబం ప్రయాణిస్తున్న కారు కు రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. తెలంగాణ రాష్ట్రం ఉండవెల్లి మండలంలోని కంచిపాడు జమ్ములమ్మ ఆలయానికి కారులో వెళ్తుండగా, ఉండవెల్లి వద్ద అడ్డువచ్చిన బైకును తప్పించబోయి చెట్టును ఢీ కొట్టింది... ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఎంపీ చిన్నమ్మ మణెమ్మ ఆసుపత్రిలో చికిత్స



పొందుతూ మృతి చెందాగా , చిన్నాన్న మద్దిలేటి, చిన్నాన్న కుమారుడు నాగరాజు కు స్వల్ప గాయాలయ్యాయి...పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో భాగంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ నాగరాజు, రోడ్డు ప్రమాదంలో చిన్నమ్మ మృతి చెందడం పై తీవ్ర దిగ్భ్రాంతి కి గురయ్యారు... హుటాహుటిన ఢిల్లీ నుంచి కర్నూలు కు బయలుదేరారు.. మణెమ్మ మృతితో ఎంపీ ఇంట తీవ్ర విషాదఛాయలు అలుముకు న్నాయి... ఘటన పై కేసు నమోదు చేసుకున్న ఉండవెల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..



# సీఎం సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**: ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి**

**డోన్ మార్చి 10 ప్రభాతవార్త :** డోన్ నియోజకవర్గం లోని డోన్ మండలం కొత్త బురుజు గ్రామానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఘన స్వాగతం పలికిన డోన్ నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో మారుమూల గ్రామమైన కొత్త బురుజు గ్రామంలో సమస్యలను తెలుసుకోవడానికి అదేవిధంగా రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన నుండి రైతులకు విముక్తి కలిగించిన ఘనత కూటం ప్రభుత్వానికి మరియు నారా చంద్రబాబు నాయుడు గారికి ఆయన పేర్కొన్నారు అదేవిధంగా ఎటువంటి చిన్న సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగినందుకు ప్రతి కార్యకర్తకు నమస్కరిస్తున్నానని తెలిపారు

## ఎక్సైజ్‌శాఖ.. ఏం చేస్తోంది..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎమ్మిగనూరు పట్టణంలో ఓ బార్ తెల్లవారుజామున తెరచి మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఈ బార్ కు ఎక్సైజ్ సిఐ నివాసం ఉంటున్న ఇంటికి కూతవేటు దూరమే. మరి బార్ లో తెల్లవారుజామున నుంచే మద్యం విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్ సిఐ కంటికి కనిపించట్లేదా..?అనే విమర్శలున్నాయి. ఎమ్మిగనూరులో తెల్లకల్లు దుకాణాల్లో ఆరోగ్యానికి హానికరమైన క్లోరోఫామ్, డైజోఫామ్ లాంటి ప్రాణాంతక రసాయనాలతో మిళితమైన కల్లు అనే విమర్శలున్నా..? లక్షణంగా తెల్ల కల్లు దుకాణాలు తెరుచుకుంటున్నా..? అనుమతులు లేవు సార్లూ.. చర్యలు తీర్చుకోండి అని అరిచి గీ పెట్టినా..? దున్నపోతు మీద వర్షం కురిసిన చందంగానే కానీ, ఎక్సైజ్ శాఖలో సిఐ కు కించిత్తూ చలనం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మద్యం దుకాణాలు, ముఖ్యంగా బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలను పెంచుకోవడానికి వాటర్ ప్యాకెట్లు, గ్లాసులు మరియు తినుబండారాలు ఉచితంగా అందిస్తున్నాయి. ఈ తరహా ఆఫర్లు మందుబాబులను ఆకట్టుకునేలా రూపొందించబడ్డాయి, మద్యం దుకాణాల వద్ద పరి మితికి మించి వాటర్ ప్యాకెట్లు, గ్లాసులు విక్రయించడం లేదా పంపిణీ చేయడం చట్టవిరుద్ధం.ఇవి నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న విక్రయాలని ఎక్సైజ్ శాఖ సిఐ కు తెలిసినా కళ్లు మూసుకున్నాడా..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అన్నీ తెలిసే ఏళ్లతరబడి పైగా మోనం..? ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బెల్టు షాపులు ఏళ్లతరబడి నడుస్తోందని ఎక్సైజ్ అధికారులే చెబుతున్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి దందాలకు మద్దతు ఉండేది కాబట్టి పట్టించుకోలేదంటే అర్థముంది. కానీ కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ఎందుకు వాటిపై దాడి చేయలేదు..? బార్లు, మద్యం దుకాణాల నుంచి బెల్ట్ షాపులకు మద్యం తరలిపోతుంటే ఎందుకు గుర్తించలేకపోతున్నారు..? అని ఎక్సైజ్ సిఐ ను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు అన్నీ తెలిసే మోనం వహించారని, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తప్పనిసరి పరిస్థితుల్లోనే ఇక్కడ దాడులు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఎమ్మిగనూరు లో పనిచేసే ఓ అధికారికి అత్యంత అవినీతిపరుడిగా ముద్ర ఉంది. గత ప్రభుత్వంలో ఆదోనిలో ముఖ్య నేతలతో అంటకాగిన ఆ అధికారిని మద్యం సిండికేట్ నిర్వాహకులు తమ అక్రమాలకు సహకరిస్తాడని ఏరికోరి తెచ్చుకున్నారంట. నెల నెలా వచ్చే వసూళ్లలో జిల్లా స్థాయి అధికారులకు కూడా మామూలు ముప్పచెప్పడంతో ఆ అధికారిని ఇక్కడ నుంచి పంపేందుకు ఏవరికి వీలు కావడం లేదనే చర్చ ఎక్సైజ్ శాఖలోనే జోరుగా సాగుతోంది. ఇలా అందరి సహకారంతోనే బెల్టు షాపులు దందా కొనసాగుతుందనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర అత్యున్నత అధికారి అయినా స్పందించి ఎక్సైజ్ సిఐ అవినీతి పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. బెల్టు షాపులు అరికట్టలేని అధికారులపై చర్యలు తీసుకోవాలి.. పట్నం రాజేశ్వరి (ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపకరాలు) పట్టణంలో, గ్రామాల్లో బెల్టు షాపులను అరికట్టడంలో విఫలమవుతున్న ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, అక్రమ మద్యాన్ని వెంటనే నిలిపివేయాలని మహిళా సంఘాలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నాయి. పట్టణంలో, గ్రామాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నమవు తున్నాయని, అధికారుల నిర్లక్ష్యం వల్లే బెల్టు షాపులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ మరియు పోలీసు శాఖల కనుసన్నల్లోనే రేయింబవళ్లు మద్యం విక్రయాలు సాగుతున్నాయని, అధికారులు నామమాత్రపు దాడులతో సరిపెడు తున్నారు. బెల్టు షాపులు నడిపే వారిపై, వారిని ప్రోత్సహించే అధికారులపై, కూటమి నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పీడీయాక్ట్ అమలుచేయాలని మహిళాసంఘాల ఆధ్వర్యం లో డిమాండ్ చేస్తున్నాం. గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టు షాపులు.. శివలక్ష్మి (సిఐటియు ఆశ వర్కర్ జిల్లా సెక్రటరీ) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మద్యం షాపులు ఎత్తవేస్తాం సామాన్యులకి అందుబాటులో లేకుండా చేస్తాం అని చెప్పిన కూటమి ప్రభుత్వం ప్రస్తుతం విచ్చల విడిగా మద్యం సరఫరా చేస్తుంది. గత ప్రభుత్వ హయాంలో దొంగ చాటున బెల్టు షాపులు నిర్వహించి మద్యం విక్రయాలు జరిగేవి. ప్రస్తుతం గ్రామాల్లో యధేచ్ఛగా విచ్చల విడిగా బెల్టు షాపులు నిర్వహించి విక్రయాలు జరుపుతున్నారు. దీని వల్ల చాలా మంది మహిళలు, పిల్లలు మందు బాబుల వల్ల హింసలకు గురి కావడం జరుగుతుంది. ముఖ్యంగా ఎక్కువ శాతం యువత కు నష్టం జరుగుతుంది. యువత మద్యానికి బానిస కావడం వల్ల అతనికి భార్యగా వచ్చేటి వంటి ఎందరో అమ్మాయిల జీవితాలు కూడా బుగ్గిపాలు అవుతున్నాయి. దీన్ని పూర్తిగా నిషేధించి, బెల్టుషాపులు అరికట్టాలని, బెల్టుషాపులకు సహకరిస్తున్న అధికారులపై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్, కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

## రెచ్చిపోతున్న.. ఇసుకసురులు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ట్రాక్టర్లు రయ్ రయ్‌మంటూ వెళ్తున్నా పట్టించుకోకపోవడం అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా గతంలో మాదిరిగా అధికార పార్టీ నాయకులే తిరిగి మరోసారి ఇసుక దోపిడీ సూత్రధారులుగా ఉన్నట్లు ముఖ్యమైన సమాచారం. మండలంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన అధికారులుసైతం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్న అభి ప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పదిరోజులకు ఒక ట్రాక్టర్‌కు రూ.20 వేలు ప్రస్తుతం ఇసుక దొరకని పరిస్థితి ఏర్పడింది. ఇందుకు కారణం ఇక్కడ ప్రభుత్వం ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేయకపోవడం, ఇసుక రీచ్‌లు లేకపోవడం అక్రమ ఇసుక రవాణాదారులకు భలే గిరాకి పెరిగింది. ఇప్పటి వరకు ఇసుక రీచ్‌లు అధికారికంగా ప్రారంభం కాకపోవడంతో ఇసుకకు విపరీతంగా డిమాండ్ పెరిగింది. దీంతో గిరాకీతో పాటు ధర ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో అంది వచ్చిన అవకాశంగా భావించిన అధికార పార్టీకి చెందిన నాయకులే పదిరోజులకు ట్రాక్టర్‌కు రూ.20 వేలు చెల్లిస్తామని ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. రోజుకు సుమారు 18 నుంచి 20 ట్రాక్టర్లు తుంగభద్ర నది నుంచి ఇసుకను తరలిస్తున్నారు. ఆ క్రమంగా తరలిస్తున్న ఇసుకను ట్రాక్టర్‌కు సుమారు 4 వేల నుంచి 5 వేల వరకు ప్రజల నుండి వసూలు చేస్తున్నట్లు తెలిసింది. **మన ఇసుక, మన ట్రాక్టర్, మన ప్రభుత్వం:** ఇసుక అవసరం ఉన్న వారు ఇసుక రీచ్ వద్ద ఆన్‌లైన్‌లో ధరకాస్తులు చేసుకోవాలని కూటమి ప్రభుత్వం ఉచిత పాలసీ ఇసుక రవాణా ఏర్పాటు చేసింది. ఈవిధంగా ఇసుక రవాణాకు ధరకాస్తు చేసుకున్న ట్రాక్టర్లకు రీచ్ వద్ద ఇసుక ఉచితంగా అందించడం జరుగుతుందని కూటమి ప్రభుత్వం తెలుపుతోంది. మండలంలోని ఓటా నాయకులు మాత్రం తుంగభద్ర నది మనదే, ఆ ఇసుక మనదే, ప్రభుత్వం మనదే, ఇసుక రవాణాను అడ్డగించేది ఎవరు అన్నరీతిలో అక్రమ ఇసుక అధికారపార్టీ నాయకులు చేస్తున్నారు. ఇప్పటికైనా ఇసుక రవాణాను అరికట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఇసుక అందించాలని ప్రభుత్వ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

**ఇసుక తరలింపు తహశీల్దార్ వివరణ:** తుంగభద్ర నది నుంచి రాత్రుల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనే విషయంపై మండల తహశీల్దార్ శ్రీనివాసులును వివరణ కోరగా నదితీరా గ్రామాల్లో వారి వారి అవ సరాల నిమిత్తం గ్రామ కార్యదర్శి ద్వారా లేదా ఏపీసాండ్‌పోర్టల్ అనుమతులు తీసుకొని ఇసుక వాడు కోవాలన్నారు. నదితీరా ప్రాంతాల్లో ఉన్నామని తమ ట్రాక్టర్ల ద్వారా వేరే ప్రాంతాలకు అ క్రమంగా ఇసుక వా ్యపారానికి తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయండి




**హాలహర్వి, మార్చి 10, ప్రభాతవార్త;** గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారు. మంగళవారం ఆమె చింతకుంట గ్రామంలో పర్యటించారు. ఇంటి పన్ను ఎంత వసూలు చేశారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఇంటి పన్ను తప్పనిసరిగా పంచాయతీకి చెల్లించాలని సూచించారు. ఇంటి పన్ను చెల్లించడం వల్ల ఇంటిపై యజమానులకు పూర్తి హక్కులు ఉంటాయని ఆమె తెలిపారు. అంతేగాకుండా ఇంటి పన్ను చెల్లించడం వల్ల ఆ డబ్బులను గ్రామాభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే ఇంటి కుళాయిలు ఉన్నవారు నీటి పన్ను చెల్లించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, నరసింహా, రామకృష్ణ పాల్గొన్నారు.

## కస్తూర్బా పిలుస్తోంది..

**– 6వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం**

**హాలహర్వి, మార్చి 10, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్విలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. ఆరో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు దరఖాస్తులకు అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అనాథలు అన్నివర్గాల విద్యార్థినీలు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి గల వారు హెచ్‌టీటీపీఎస్ః // ఏపీకేజీబీవీ డాట్ ఏపీసీఎఫ్ఎస్ఎస్ ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎంపికైన విద్యార్థినీలకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామని తెలిపారు. ఎంపికైన విద్యార్థినీలు నిర్ణీత తేదీలోపు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాల్సి ఉంటుందన్నారు. **– కావాల్సిన ధ్రువ పత్రాలు :** ఆధార్‌కార్డు, విద్యా అర్హత సర్టిఫికెట్‌లు, కుల ధ్రువీకరణ, రేషన్‌కార్డు తప్పనిసరి అని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి తెలిపారు. అనాథలు అయితే తల్లిదండ్రుల మరణించిన ధ్రువీకరణ పత్రం, బడిబయట ఉన్న పిల్లలు అయితే ఎంఈఓ ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీలు సద్వినియోగం, నరసింహా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేవర కారర్రకమంలో పాల్గొన్న గుంతకల్ ఎమ్మెల్యే



**హొళగుంద, మార్చి 10, ప్రభాతవార్త;** మండలంలోని కోగిలతోట గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీ మారెమ్మదేవి, సుంకలమ్మదేవి ఆలయ ప్రారంభోత్సవం, గ్రామ దేవర కార్యక్రమానికి గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, దేవరగట్టు ఆలయ మాజీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున టపాసులు పేల్చి వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ గాదిలింగేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ ఆది పరాశక్తి మారెమ్మదేవి, సుంకలమ్మ దేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు వెంకటేష్, భీరప్ప, మరిస్వామి, టీడీపీ నాయకులు గుమ్మనూరు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ సుంకలమ్మ, మారెమ్మవ్వల ఆలయ ప్రారంభోత్సవం



**హొళగుంద, మార్చి 10, ప్రభాతవార్త;** మండలంలోని కోగిలతోట గ్రామంలో శ్రీ సుంకలమ్మదేవి, మారెమ్మవ్వ దేవిల ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య చేపట్టారు. అలాగే గ్రామ సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఊరి దేవర కార్యక్రమం కూడా ఎంతో వైభవంగా జరిగింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంటం శివప్రసాద్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ పాల్గొన్నారు. అనంతరం దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కోగిలతోట గ్రామానికి వచ్చిన అథితులకు టీడీపీ నాయకులు, గ్రామస్తులు పూల హారతులతో స్వాగతం పలికారు.

## సావిత్రిభాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త



**హొళగుంద, మార్చి 10, ప్రభాతవార్త;** సావిత్రిభాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అని, ఆమె అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని దళిత సీనియర్ నాయకులు జర్నలిస్ట్ చలపతి పేర్కొన్నారు. మంగళవారం హొళగుందలో దళిత జాతి సీనియర్ నాయకులు శేషగిరి పెట్రోల్ బంకు వద్ద సావిత్రిభాయిపూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత సీనియర్ నాయకులు జర్నలిస్ట్ చలపతి ఆట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల్లో విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిభాయిపూలే అని తెలిపారు. ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళిత నేతలు పాల్గొన్నారు.

## పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఐదు కేంద్రాలు ఏర్పాటు



**కౌతాళం, మార్చి 10, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలో ఈనెల 16వ తేదీన జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ-2 శోభారాణి తెలిపారు. మంగళవారం ఆమె కౌతాళంలోని కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 శోభారాణి మాట్లాడుతూ కౌతాళంలోని జిల్లా పరిషత్ ఏ సెంటర్‌లో 250 మంది విద్యార్థులు, బీ సెంటర్‌లో 250 మంది, కేజీబీవీలో 150 మంది, ప్రతిభ పాఠశాల 300 మంది, ఎంపీపీఎస్ (ఎస్‌డబ్ల్యూ) 110 మంది, మొత్తం 1039 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటుందన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎంఈఓ వెంట కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయినీలు, సిబ్బంది ఉన్నారు.

## ఆదర్శానికి జిల్లాస్థాయిలో ప్రతిభ



**రుద్రవరం, మార్చి 10, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన విజ్ఞాన వారోత్సవాలు 2026 కార్యక్రమాల్లో భాగంగా రుద్రవరం ఆదర్శపాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభచాటుతూ జిల్లాస్థాయిలో మొదటి రెండవ స్థానాలను కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ప్రతిభచూపిన విద్యార్థులు నంద్యాల విద్యాశాఖాధికారి పి జనార్ధన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి ఫలితాలు పోస్టర్ ప్రజేంటేషన్ 1వ స్థానం చరిత, ఫ్యాన్సీ డ్రస్ రెండవస్థానం మధుచరణ్, టీచర్ డిబెట్‌లో 1వ స్థానం నజీయా, మున్నీసా బేగం ఫిజిక్స్ ఉపాధ్యాయురాలు, టీచర్ ఫ్యాన్సీ డ్రస్‌లో 1వ స్థానం సుప్రియ టిజిటి సైన్స్‌ల్లో విజేతలుగా నిలిచారు. జిల్లాలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు పాఠశాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## 12న చేపట్టే వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం..!

**– మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి**



**మంత్రాలయం, మార్చి 10, ప్రభాతవార్త;** ఈనెల 12వ తేదీన చేపట్టే వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేద్దామని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం వైఎస్సార్సీపీ పార్టీని 2011 మార్చి 12న ఏర్పాటు చేశరన్నారు. ఈనెల 12న మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం, పెద్దకడబూరు, మంత్రాలయం, కోసిగి మండలాల్లో వైఎస్సార్సీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, వివిధ అనుబంధ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## టీడీపీ కార్యకర్తకు పరామర్శ



**మంత్రాలయం, మార్చి 10, ప్రభాతవార్త;** మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కృష్ణ గత కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రాయచూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, రాజారెడ్డిలు మంగళవారం కార్యకర్త చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన రికవరీ అయ్యి పార్టీకి తమ విలువైన సేవలను అందించాలని కోరారు. కార్యకర్త కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## మండలంలో విజిలెన్స్ అధికారుల దాడులు

**– రెండు చౌక దుకాణాలు సీజ్ – సరుకులు స్వాధీనం చేసుకున్న అధికారులు**



**మంత్రాలయం, మార్చి 10, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలంలోని గ్రామాల్లోని చౌక దుకాణాలపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్ఐ వెంకటరాముడు ఆధ్వర్యంలో ఈ దాడులు కొనసాగాయి. మండలంలోని వగరూరు, సౌలహళ్లి గ్రామాల్లో ఉన్న చౌక దుకాణాలను తనిఖీ చేశారు. వగరూరులోని 25వ దుకాణం, సౌలహళ్లి 28వ దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. అక్కడ ఉన్న రేషన్ సరుకులను పరిశీలన చేశారు. ఈ పాస్ మిషన్ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన సరుకులు ప్రజలకు పంపిణీ చేసిన సరుకులను పరిశీలించారు. సరుకుల స్టాకు, పంపిణీ వివరాలు, నిల్వల వివరాలను సేకరించారు. ఇందులో బియ్యం 35 కేజీలు తక్కువగానూ, చక్కెర 126 ప్యాకెట్లు తక్కువగానూ, రాగి పిండి 548 కేజీలు తక్కువగానూ, జొన్నలు 127 కేజీలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. కొలతల్లో అవకతవకలు ఉండడంతో చౌక దుకాణాన్ని సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. డీలర్‌పై కేసు నమోదు చేశామన్నారు. సౌలహళ్లి దుకాణంలో కూడా తేడాలు ఉన్నట్లు గుర్తించారు. వీరి వెంట విజిలెన్స్ కానిస్టేబుల్ మాదన్నగౌడ్, ఆర్ఐ జనార్ధన్‌రావు, వీఆర్వో ప్రభాకర్ ఉన్నారు.

## ప్రధాన నాయకులు.. దళిత ఎస్సీసెల్ నాయకునిపై చిన్నచూపు



**నందవరం, మార్చి 10, ప్రభాతవార్తః** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని వర్గాల వారికి సమ న్యాయం అర్హతలు కల్పించింది. నందవరం మండలంలో మాత్రం అధికార ప్రభుత్వానికి విభిన్నంగా ప్రధాన నాయకులు దళిత ఎస్సీసెల్ నాగరాజును చిన్నచూపు చూస్తున్నారని ఆయన సోషల్ మీడియాలో విడియోరూపకంగా మంగళవారం విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా స్థానిక ఎస్సీ కాలనీ లోని పాఠశాల నందు కొంత మంది అభ్యర్థులను తొలగించాలని పలు విధాలు అభ్యసించినా ఫలితం లేకపోయిందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తులను దూరంగా ఉంచడంలో ప్రధాన నాయకులు పాత్ర ఏమిటని విడియోలో ప్రశ్నించారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి పలుమార్లు తెలిపినా స్థానిక నాయకులు అడ్డుకోవడం విడ్డూరకరం అన్నారు. ప్రధాన నాయకుడు ఇంటి ముందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేస్తున్న తమకు చిన్న సమాచారం కూడ ఇవ్వలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక సమస్య కూడ మాకు తీరలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యేను విన్నవించుకోవడం ఏమనగా స్థానిక నాయకుల నుండి మీ దగ్గరకు రావాలన్నా సమస్యలు చెప్పాలన్నా చాలా నుండి మాకు చాల ఇబ్బందులు ఎదురౌతున్నాయి. మా మీద దయవుంచి మా సమస్యలు తీర్చాలని ఎమ్మెల్యేకు విన్నవించుకుంటున్నాను.

## కురుకుంద గ్రామ ప్రజలు విద్యుత్ శాఖ అధికారుల తీరుపై ఆగ్రహం..!?



**ఆత్మకూరు, మార్చి 10, ప్రభాతవార్తః** మండల పరిధిలోని కురుకుంద గ్రామ ప్రజలు విద్యుత్ శాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంఘటన మండలంలో సంచలనంగా మారింది మంగళవారం గ్రామంలో సుంకులమ్మ గుడి దగ్గర నూతనంగా విద్యుత్ స్తంభాన్ని నిర్మిస్తున్న సమయంలో అక్కడే ఓ రైతు వెళ్లి విద్యుత్ అధికారులను రెండు అడుగుల దూరంలో ఈ స్తంభం వేయండి నాకు పశువులు ఉన్నాయి గడ్డి బండి లోపలికి వెళ్లాలంటే ఈ స్తంభంతో ఇబ్బంది ఉందని చెప్పడంతో వెంటనే అక్కడ వేస్తున్న స్తంభాన్ని తీసుకు వెళ్లడంతో అక్కడున్న ప్రజలు విద్యుత్ శాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామ ప్రజలకు ఆ కాలనీలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను పైకి కట్టండి అని ఎన్నిసార్లు విన్నపించిన చలనం లేకుండా పోయింది ముందే వేసవికాలం చుట్టూ గడ్డివాముల కళలు ఉన్నాయి ఒక్కసారి విద్యుత్ సర్క్యూట్ జరుగుతే ప్రాణపాయం తోపాటు అక్కడ ఉన్న గడ్డివాములన్నీ విద్యుత్తు తీగలతో కిందికి ఉండంగా ప్రజలకు ప్రాణపయంగా మారనుంది ప్రస్తుతం చీకటిగా ఉన్న కాలనీలో వెలుగు నింపాలని లక్ష్యంతో విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని గ్రామ తీర్మానాలతో స్తంభాలు వేసేందుకు డిడి రూపంలో ప్రభుత్వానికి చలానా చెల్లించి ప్రజల అవసరాల కోసం గ్రామ అభివృద్ధి కోసం నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వెళుతున్నారు కొన్ని గ్రామాలలో విద్యుత్ శాఖ అధికారులు చేసే తీరుపై ప్రజలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అధిక ఉష్ణోగ్రతలతో అధిక వేడిమి ఉంటున్న నేపథ్యంలో పొరపాటున చిన్న విద్యుత్ వైర్ కాలిపోయిన భారీ ప్రమాదమే జరగడం తప్ప మరి ఏమీ లేదు ఏది ఏమైనప్పటికీ రెండు అడుగులు దూరం వెయ్యండి అని చెప్పిన మాటకే వెంటనే అక్కడ పని నిలిపేసి వెనక్కి వెళ్లిన విద్యుత్ శాఖ అధికారుల తీరుపై కురుకుంద గ్రామ ప్రజలు ఆగ్రహంతో రగిలిపోతున్నారు ఏది ఏమైనప్పటికీ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ప్రజలకు విద్యుత్ మెరుగైన సేవలు అందిస్తారా లేక ఇష్టారాజ్యంగా తమ పనులు చేస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం..

## విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**కొలిమిగుండ్ల, మార్చి 10, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో స్థానిక పోస్టాఫీసు కాలనీలో ఉన్న మాయలూరి సుబ్బరాయుడు పెద్దమ్మతల్లి గంధ దీప మహోత్సవ ఆహ్వానకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఈయన మాజీ ఎమ్మెల్యే కాటసానికి టపాసులతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో కర్నూలు ఉమ్మడి జిల్లాల జడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కేడం సత్యాల్‌రెడ్డి, కేడం పి మనోహార్‌రెడ్డి, ఎంకె నాయుడు, రజక సంఘం నాయకుడు చాకలి మద్దిలేటి, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం..!

**– వైసీపీ నాయకుడ బైరీ బ్రహ్మం**



**రుద్రవరం, మార్చి 10, ప్రభాతవార్తః** పరిసరాలను ప్రతిఒక్కరు పరిశుభ్రంగా ఉంచాలని వైసీపీ బైరీ బ్రహ్మం అన్నారు. మంగళవారం రుద్రవరం మేజర్ పంచాయితీ సర్పంచ్ బైరీ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో దాదాపు 300 కుటుంబాలకు డస్ట్‌బిన్‌లను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ పంచాయితీ పరిధిలో ప్రతిరోజు ట్రాక్టర్ ద్వారా పారిశుధ్య కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నామన్నారు. ఈసందర్భంగా తడి పొడి చెత్తను సేకరించి గ్రామ వెలుపలకు మళ్లించి డపింగ్‌యార్డుకు తరలించడం జరుగుతుందన్నారు. అయా కాలనీ ప్రజలు డస్ట్‌బిన్‌ల ద్వారా తడి పొడి చెత్తలను పారిశుద్ధ్య కార్మికులు కాలనీకి వచ్చిన సమయంలో డస్ట్‌బిన్‌ల్లో వేయాలన్నారు. ప్రతిఒక్కరు గ్రామాభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

## కొలిమిగుండ్లలో సామాజిక తనిఖీ ప్రజావేదిక



**కొలిమిగుండ్ల, మార్చి 10, ప్రభాతవార్తః** మండల కేంద్రంలో మంగళవారం మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామిపథకం కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన వివిధ రకాల పనులకు డిస్ట్రిక్ రీసోర్స్ పర్సన్ నెల రోజుల నుంచి తనిఖీ చేసిన పనులకు మంగళవారం ఓపెన్ ఫోరం ప్రాజెక్టు డైరెక్టర్ డ్వామా నంద్యాల వారు హాజరయ్యారు. ఈఓపెన్‌ఫోరంలో విజిలెన్స్ సెక్షన్ నుండి పరమేశ్వర్‌రెడ్డి, సోషల్ అడిట్ సీనియర్ రిసోర్స్ పర్సన్ చంద్రమోహన్‌లు హాజరయ్యారు. ఈఓపెన్‌ఫోరంలో ప్రాజెక్టు డైరెక్టర్ గ్రామపంచాయితీల వారిగా తనిఖీచేసిన రిపోర్టులను పరిశీలించారు. వారి పరిశీనలో కొన్నిపనులకు సంబంధించి రికార్డులు సక్రమంగా లేనందున సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌లను మందలించారు. రికార్డులను పూర్తిగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజు కూలీలను పెంచాలని ప్రతి గ్రామానికి 100 మందికి తక్కువకాకుండా పనికల్పించాలని అట్లు కానీ పక్షంలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు కనుమరగయ్యే ప్రమాదం ఉందని వేతనాలదారులకు వేతనాలు ఇబ్బంది పడతారని హెచ్చరించారు. పనిదినాలను ప్రత్యేకంగా గ్రామాల వారిగా కేంద్రం ప్రభుత్వం తనిఖీచేస్తుందని తక్కువ పనిదినాలు నమోదు అయిన పక్షంలో ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్‌పోస్టులు కనుమరుగౌతయన్నారు. వివిధ పనులకు సంబంధించి కొలతల్లో తేడాలు ఉన్నందున రికార్డుల సరిగా నిర్వహించనందున వారికి రూ.71,585లు జరిమాన విధించారు. పనుల పురోగతిపెంచాలని, కూలీలను పెంచాలని వీలైనన్ని పనులు పెట్టాలన్నారు.ఎంపీడివో దస్తగిరి బాబు, ఏపీవో నిర్మలాదేవి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, టెక్నికల్ సహాయకులు పాల్గొన్నారు.

## పది ప్రశ్నపత్రాలను భద్రపరిచిన అధికారులు



**రుద్రవరం, మార్చి 10, ప్రభాతవార్తః** త్వరలో జరగబోయే పదవతరగతి ప్రశ్నపత్రాలను రుద్రవరం పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచినట్లు నర్సాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రం పరీక్షల నిర్వహణ చీఫ్ సుబ్బరాయుడు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పదవతరగతి పరీక్షలు జరగనున్నాయన్నారు. ఇందుకు సంబంధించి సెట్ 1 ప్రశ్నపత్రాలను రుద్రవరం సెంటర్ చీఫ్ సుధాకర్, డిపార్టుమెంటల్ అఫీసర్లు మస్తాన్, లక్ష్మీనరసమ్మల సమక్షంలో పోలీస్‌స్టేషన్‌లో భద్రపరచడం జరిగిందన్నారు. నర్సాపురం సెంటర్‌కు సంబంధించి 180 మంది విద్యార్థులు రుద్రవరం సెంటర్‌కు సంబంధించి 222 మంది విద్యార్థులు మొత్తం 402 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు.

## ఘనంగా సుంకులమ్మ బోనాల జాతర



**బండిఆత్మకూరు, మార్చి 10, ప్రభాతవార్తః** మండల పరిధిలోని చిన్నదేవులాపురం పంచాయితీ మజరా గ్రామమైన బరకల కాలనీ గ్రామంలో బేడబుడగజంగాల రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో సుంకులమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బుడగ జంగాలు ఎంతో పవిత్రంగా పూజించుకునే సుంకులమ్మ తల్లికి మొక్కులు తీర్చుకోవడం అనవాయితీ. ఈమేరకు మంగళవారం జరిగిన సుంకులమ్మ తల్లి బోనాల జాతరకు అధిక సంఖ్యలో మహిళలు బోనాలతో అమ్మవారికి నైవేద్యం నివేదించారు. బేడబుడగజంగాల రాష్ట్ర నాయకుడు తాటికొండ బుగ్గరాముడు అమ్మవారికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుగంగ ఉపాధ్యక్షులు కంచర్ల మనోహర్ చౌదరి, ఓంకార దేవస్థానం చైర్మన్ చెన్నారెడ్డి, పరమటూరు సొసైటి డైరెక్టర్ షేక్ ఇస్మాయిల్ ఉశేన్, టీడీపీ నాయకులు పఠాన జాకీర్ ఖాన్, బైరెడ్డి మధుసూధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నందయ్య, కొత్తూరయ్య, వివిధ గ్రామాల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు ఉంటే రైతు సేవ కేంద్రంలో.. పరిష్కరించుకోవచ్చు

**: మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రెడ్డి**



**డోన్, మార్చి 10, ప్రభాతవార్త :** డోన్ మండలంలో రైతులకు పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ ప్రభుత్వం అందిస్తున్న పథకాల వల్ల లబ్ధి పొందని రైతులు ఎవరైనా ఉంటే ఆ గ్రామంలోనే రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లి జాబితా నందు తప్పులు ఒప్పులు ఏమైనా ఉన్నట్లయితే సరి చేసుకోవాల్సిందిగా తెలియజేశారు అదేవిధంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కొరకు రైతులు తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్యను పొందవలసి ఉన్నదని ఇప్పటివరకు ఇంకా ఎవరైనా ఏ పి ఎఫ్ ఆర్ చేయించుకోనట్లయితే దయచేసి మీ గ్రామాల్లో ఉన్న రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించగలరని పేర్కొన్నారు 2025 2026 సంవత్సరంలో రబి సీజన్ నందు వివిధ రకాల పంటలు వేసినటువంటి రైతు సోదరులందరూ రైతు సేవ కేంద్రం నందు పంట నమోదు చేసినటువంటి జాబితాలో ప్రదర్శించడం జరుగుతున్నది సదరు గ్రామస్తులు రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లి జాబితా నందు తప్పు ఒప్పులు ఏమైనా ఉన్నట్లయితే సరి చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

04 page 11_04 page 11.qxd 10-03-2026 PM 11:23 Page 1



# బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలి

## : స్వయం ఉపాధి రంగాలకు రుణాల పెంపుపై దృష్టి




**కర్నూలు, మార్చి 10, ప్రభాతవార్త :** జిల్లాలో వివిధ రంగాల అభివృద్ధికి బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి క్రాప్ లోన్స్, అగ్రికల్చర్ టర్మ్ లోన్స్ విషయంలో పురోగతి సాధించినప్పటికీ అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి కేవలం 27 శాతం మాత్రమే రుణాలు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. గ్రామాల్లో వ్యవసాయ పరికరాలు అవసరమైన రైతులను గుర్తించి వారికి రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో కూడా 22 శాతం మాత్రమే రుణాలు మంజూరు కావడం గమనార్హమని, ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు బ్యాంకులు మరింత ముందుకు రావాలని తెలిపారు. ఎంఎస్‌ఎంఈలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ధనలక్ష్మి బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్‌లు నిర్దేశించిన లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్నాయని పేర్కొంటూ లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధిలో పాడి పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పశుసంవర్ధక శాఖ, డీఆర్డీఏ అధికారులు సమన్వయంతో పనిచేసి స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ పాడి, గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం వంటి జీవనోపాధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాలకు అవసరమైన రుణాలను బ్యాంకులు ప్రాధాన్యతతో మంజూరు చేయాలని పేర్కొన్నారు. కౌలు రైతులకు రుణాల మంజూరులో వెనుకబడి ఉన్నారని పేర్కొంటూ ఈ అంశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. పీఎంఈజీపీ కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని సూచించారు. అలాగే పీఎంఎఫ్‌ఎంఈ పథకం కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చేనేతలకు ముద్ర రుణాలను మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని, విద్యా రుణాల విషయంలో బ్యాంకుల పనితీరు మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పీఎం సూర్యఘర్ పథకానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని సూచించారు. వివిధ శాఖల ద్వారా సమర్పించిన డీఫ్ అకౌంట్‌లను యాక్టివేట్ చేయడంలో నిర్లక్ష్యం వహించకూడదని బ్యాంక్ అధికారులకు సూచించారు. సమావేశంలో ఎల్‌డిఎం రామచంద్ర రావు, ఆర్బీఐ లీడ్ బ్యాంక్ ఆఫీసర్ రామకృష్ణ, నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ గౌతమ్, సిబిఆర్‌ఎస్‌ఈటీఐ డైరెక్టర్ పుష్ప కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ అధికారి హేమంత్ కుమార్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డి ఈ ని ప్రభుత్వానికి సరెండర్ చేసిన కౌన్సిల్.

**ఆదోని మార్చి 10 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్లో చర్చించే సమస్యలపై పట్టించుకోకుండా, ప్రభుత్వం నుండి వచ్చే నిధులను సక్రమంగా వాడుకోవడంలో, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై విధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే మున్సిపల్ ఇంజనీర్ విభాగంలో డిప్యూటీ ఇంజనీర్ గా పనిచేస్తున్న గోపీనాథ్ను ఉన్నత అధికారులకు( ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ పబ్లిక్ హెల్త్ రాయపూడి) సరెండర్ చేస్తున్నట్లు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ సిహెచ్ లోకేశ్వరి అధ్యక్షతన సాధారణ సమావేశం తో పాటు టేబుల్ అజెండా అంశాలపై సమావేశం జరిగింది. తమ వార్డుల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన సంబంధిత అధికారులే కౌన్సిలర్లకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా లైన్మెన్లను తమ ఇష్టానుసారంగా మారుస్తూ ప్రజలు నీటి ఇబ్బందులు ఎదుర్కొనేలా చేస్తున్నారని కౌన్సిలర్లు బాలాజీ, చలపతి డిఈ రామ్మూర్తిని ప్రశ్నించారు. అమరావతి నగర్ లో పైప్ లైన్ లీకేజీ అవుతుందని సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని చైర్పర్సన్ చొరవ చూపాలని అమరావతి నగర్ కౌన్సిలర్ లలితమ్మ కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నయూం అహ్మద్, అసిస్టెంట్ కమిషనర్ నాసిర్ హుస్సేన్, ఏసిపి శిరీష, ఎంహెచ్ఓ సందీప్, టి పి ఓ బాలమద్దయ్య, డీఈలు వెంకట చలపతి, రాజశేఖరరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆదోని మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా జాయింట్ కలెక్టర్



**ఆదోని క్రైమ్ మార్చి 10, ప్రభాతవార్త:** ఆదోని మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 17వ తేదీన మున్సిపాలిటీ కౌన్సిల్లు ముగియడంతో, రాష్ట్రవ్యాప్తంగా మునిసిపాలిటీ ఎన్నికలు నిర్వహణ పూర్తి అయ్యేవరకు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం, అధికారాలను వినియోగించుకుంటూ, 6నెలల కాలపరిమితి లేదా ఎన్నికైన సంస్థ అధికారంలోకి వచ్చే వరకు, ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# డోన్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ గా కేపీ నరసింహులు



**డోన్ మార్చి 10 ప్రభాతవార్త :** డోన్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ గా డోన్ రెవిన్యూ డివిజన్ అధికారిగా ఉన్న కె.పి నరసింహులను మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ గా ఉన్నతాధికారులు నియమించారు మున్సిపల్ కౌన్సిలర్ల పదవి కాలం ఈనెల 17 వరకు ఉండటం వలన 17 తర్వాత స్పెషల్ ఆఫీసర్ గా కె పి నరసింహులు బాధ్యతలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు 17 తర్వాత మున్సిపాలిటీలలో ఏ పని జరగాలన్న స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలోనే కొనసాగుతాయని పేర్కొన్నారు

# మున్సిపాల్ కు ప్రత్యేక అధికారి నియమాకం

**ఎమ్మిగనూరు క్రైం, మార్చి 10 ప్రభాతవార్త :** ఏపీ వ్యాప్తంగా 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలు, నగరపంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఇవాల్టి నుంచి 6 నెలలు లేదా ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యేవరకు ప్రత్యేక అధికారులు పాలన సాగించనున్నారు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడప, కర్నూలు, అనంతపురం, ఒంగోలు, విజయనగరం, మచిలీపట్నం, చిత్తూరు కార్పొరేషన్లలో ప్రత్యేక అధికారుల పాలన సాగనుంది. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్‌గా ఆదోని ఆర్డీఓను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ప్రజల సహకారంతో నగరానికి ప్రత్యేక గుర్తింపు



**కర్నూలు మున్సిపల్, మార్చి 10, ప్రభాతవార్తః** నగర ప్రజల సహకారంతోనే స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంకు సాధించి జాతీయస్థాయిలో నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌తో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 100 శాతం చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని వాణిజ్య దుకాణాల వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లు ఏర్పాటుచేసుకునేలా వ్యాపారస్తులకు సూచనలు ఇవ్వాలని అదేశించారు. ప్రతి వార్డులో కనీసం 100 గృహాలు కంపోస్టింగ్ చేపట్టేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స ్వచ్ఛ సర్వేక్షన్ బృందం శానిటేషన్ సిబ్బంది సంయుక్తంగా 300 ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సమావేశంలో ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్యఅధికారి డా.నాగప్రసాద్ బాబు, డిఈఈ పవన్‌కుమార్‌రెడ్డి, శానిటేషన్ ఇన్‌సె ్పక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా

## : స్పందించని అధికారులు

**ఆలూరు, మార్చి 10, ప్రభాతవార్త :** ఆలూరులో రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తుండగా స్థానికులు పట్టుకున్నారు. ఆ విషయంపై రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ స్పందించకపోవడం గమనార్హం. ఆలూరు లోని ఇంది రా గాంధీ నగర్ ప్రాంతంలో 70 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలి స్తుండగా స్థానికులు గుర్తించారు. వార్త ప్రతినిధికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని ఆ విషయాన్ని ఆర్ ఐ కి సమాచారం ఇచ్చారు. ఆర్ఐ తలారిని పంపించడంతో ఆయన అక్కడికి వచ్చి బియ్యం చెక్ చేసుకుని ఆర్ ఐ ని పిల్చుకోవస్తానని వెళ్లారు. తర్వాత తలారి కానీ, ఇతర రెవెన్యూ అధికారులు కానీ, ఎవరు అక్కడికి రాలేదు. దీంతో బియ్యాన్ని అక్కడేఉంచారు. ఇప్పుడు సదరు బియ్యాన్ని అధి కారులు వద్దనుకుంటున్నారా.. మరి రవాణా చేసిన వ్యక్తి కూడా సంబంధం లేదు అని పారిపోయాడు... ఆబియ్యం ఎవరు స్వాధీన పరుచు కోవాలి.. అనే విషయం అయోమయంగా ఉంది.



# దుమ్ముదూలితో పంటలు నాశనం చేస్తున్న .. క్రస్సర్ మిస్సన్

- ఎన్‌వోసి లేకుండానే క్వారీ నిర్వహణను ఎలా కొనసాగిస్తారూ..?
- అనుమతుల్లేకుండా ఏళ్లుగా కొనసాగిస్తున్న ..స్టోన్ క్రస్సర్‌పై కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- క్వారీలో పనిచేసే కూలీల ఆరోగ్య రక్షణను గాలికొదిలేశారు..!
- జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకుంటున్న అమడగుంట్ల,చిల్లబండ గ్రామాల రైతుల వినతి
- అనుమతుల్లేకుంటే క్రస్సర్‌పై చర్యలు తీసుకుంటాం - తాహశీల్దార్ నాగరాజు





**కోడుమూరు,మార్చి 10, ప్రభాతవార్త ః** ప్రతి రోజు దుమ్ముధూలితో పంటలు నాశనం అవుతున్నాయి .. ఏటా ఇక్కడ ఏర్పాటు చేసిన క్రస్సర్ మిస్సన్ వల్ల పంట నష్టాలకు గురి అవుతూ పెద్ద ఎత్తున నష్టపోతున్నామని కోడుమూరు మండలం అమడగుంట్ల,చిల్లబండ గ్రామ రైతులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. రైతులు,గ్రామ ప్రజలతో ఎలాంటి అనుమతి తీసుకోకుండా ఇక్కడ ఏర్పాటు చేసిన క్రస్సర్ మిషన్ వల్ల పంటలను పండించుకోలేక పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుమతు ల్లేకుండా ఏర్పాటు చేసిన క్రస్సర్ మిషన్‌ను తక్షణమే మూయించాలని జిల్లా కలెక్టర్‌కు విన్నవిస్తున్నారు. తమ గ్రామ పరిధిలో ఊరు పేరు ల్లేకుండా ఏర్పాటు చేసిన క్రస్సర్ మిషన్‌ను గ్రామ పంచాయతీ పాలక వర్గ ం తీర్మాణాలు, ప్రజాభిప్రాయ సేకరణలు కూడా లేవని రైతులు ఆరోపిస్తున్నారు. అక్కడున్న కంకర మిషన్‌కు ఎలాంటి అనుమతుల్లేకున్నా ఎంతో కాలం నుంచి ఆ క్వారీలో పనిచేసే కూలీలకు ఎలాంటి ఆరోగ్య భద్రతలు కల్పించడం లేదు. ఈ మిషన్ వల్ల ప్రతి రోజు తమకు శబ్దాలతో పాటు పొల్యూషన్ ఒంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. అంతే గాక ఇక్కడి క్వారీ నుంచి తయారు చేస్తున్న డస్టుతో వ్యాపారాలు పెద్ద ఎత్తున సాగిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ డస్టును అంతా కోళ్ల ఫారాలకు విక్రయిస్తూ భారీ ఎత్తున సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలా యథేశ్చగా సాగిస్తున్న ఈ వ్యాపారాలు సాగించే క్వారీ నిర్వాహుకులు కోళ్ల ఫారాలకు తరలించే వాటిపై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణలు కూడా కొరవడ్డాయనే విషయం సర్వత్రావ్యక్తం అవుతోంది.

**అనుమతుల్లేకుండా క్వారీ నిర్వహణ ..? ః** కోడుమూరు మండలం చిల్లబండ గ్రామ సరిహద్దులో ఏర్పాటు చేసిన క్వారీకి ఎలాంటి అనుమతుల్లేకుండానే క్రస్సర్ మిషన్‌ను నిర్వహిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ క్వారీ నుంచి ప్రతి రోజు తయారు చేస్తున్న డస్టుకు ఎక్కడి నుంచి స్టోన్‌ను తీసుకువస్తున్నారో .. అక్కడి లీజ్ అనుమతులు ... అంతే గాక ఆ స్టోన్‌కు మైనింగ్ అధికారుల నుంచి రాయల్టీ చెల్లిస్తున్నారా లేదా అనే విషయాలు కూడా అన్ని గోప ్యంగా నిర్వహణ సాగిస్తున్నారని ఆ ఊరి ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతే గాక ప్రతి ఏటా క్వారీ లైసెన్స్‌కు రెన్యూవల్ చేస్తున్నారా లేదా .. ఆ క్వారీ నుంచి ప్రతి రోజు సేకరిస్తున్న డస్టు నుంచి సాగించే వ్యాపారాలకు జీఎస్టీ చెల్లించకుండా భారీ ఎత్తున ప్రభుత్వ ఆదాయాలకు గండికొడుతున్నట్లు తెలిసింది. ఇది ఇలా ఉంటే ఇక్కడ ఏర్పాటు చేసిన క్వారీకి పేరు కూడా లేక పోవడం కొసమెరుపు. క్వారీ ఏర్పాటుకు తప్పని సరిగా క్వారీకి నిర్ణయించే పేరుతో రిజిష్టర్ చేసుకోవాల్సిన నిబంధనలు ఉన్నాయి. ఆ నిబంధనలు ఇక్కడ ఏపీ కనిపించడం లేదని తెలిసింది. ఇలా రహస్యంగా నిర్వహిస్తున్న క్వారీలోకి ఎవరైనా అడుగు పెట్టడానికి ప్రయత్నిస్తే అక్కడి సిబ్బంది అడ్డుపడడం,బెదిరించడం ఏమిటని ఆ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పంట పొలాలు దెబ్బతింటున్నాయి ః** చిల్లబండ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన క్వారీ నిర్వహణ వల్ల తమ పంట పొలాలు దెబ్బతింటున్నాయని కోడుమూరు మండలం అమడగుంట ్ల గ్రామ రైతు మాదన్న ఆందోళనవ్యక్తం చేస్తున్నాడు. ఈ క్వారీ నుంచి దుమ్ముదూళితో పంటలు దెబ్బతింటున్నాయన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తమ పొలాలను వదులుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అందుకే పంటలను నాశనం చేస్తున్నా ఈ క్వారీని వెంటనే ఇక్కడి నుంచి తొలగించాలని అధికారులను కోరుతున్నాడు.

**క్వారీలో తన పొలాన్ని ఆక్రమించారు ః** క్వారీలో తన పొలం కలిసిందని, ఈ విషయంపై క్వారీ నిర్వహుకుల దృష్టికి తీసుకుపోయినా తమను ఖాతరు చేయక బెదిరిస్తున్నారని చిల్లబండ గ్రామ రైతు మురళీ ఆరోపిస్తున్నాడు.

**అనుమతుల్లేకుండా నిర్వహించే క్వారీని పరిశీలించి చర్యలు తీసుకుంటాం ః**

**- తాహశీల్దార్ నాగరాజు** కోడుమూరు మండలం చిల్లబండ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన క్వారీ వల్ల రైతుల పంటలు నాశనం అవుతున్నాయనే విషయంపై వచ్చిన ఫిర్యాదులపై స్థానిక తాహశీల్దార్ నాగరాజును వివరణ కోరడం జరిగింది. రైతుల పంటలను దెబ్బతీసే ఆ క్వారీను సందర్శించి, వాటికి సంబంధించిన అనుమతులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని కోడుమూరు తాహశీల్దార్ నాగరాజు వివరణ ఇచ్చారు.

# పేద ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకోం. ఎమ్మెల్యే

**ఆదోని మార్చి 10 ప్రభాతవార్త :** పేద ప్రజల అవసరాల కోసం బంగారు తాకట్టు పెట్టిన పేదలను మోసం చేస్తే చూస్తూ ఊరుకోమని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి ఘాటు గా స్పందించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదోని పట్టణంలో బంగారు వ్యాపారుల మోసాలపై బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు .కౌతాళం మండలం తోవి గ్రామానికి చెందిన దేవేంద్రప్ప మంగళవారం ఎమ్మెల్యే ని కలిసి తన సమస్యను వివరించారు. బంగారం వ్యాపారుల చేత మోసపోయామని, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ సరైన స్పందన లేదని ఆయన తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే పార్థసారథి తీవ్రంగా స్పందించారు. అమాయక రైతులు, పేద ప్రజలను మోసం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. బంగారు షాపు లు వారి వ్యాపారాలు



ఆర్డిఓ కార్యాలయం లో రిజిస్టర్ చేసుకొని ప్రభుత్వ నిబంధనకు లో బడి వారి వ్యాపారాలు చేసుకోవాలని హెచ్చరించారు. బంగారు వ్యాపారాల సంఘం వారు కూడా దీనికి బాధ్యత తీసుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. తమ ఇష్టం వచ్చినట్లు వ్యాపారం చేసుకొని పేద ప్రజల కు అన్యాయం చేస్తే ఎంతా వారిననియన వదిలిపెట్టేది లేదని ధ్వజమెత్తారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధితులకు కచ్చితంగా న్యాయం చేసి తీరుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే.. ప్రభుత్వ లక్ష్యం

**- ఘనంగా ప్రజా దర్బార్**

**- రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల, మార్చి 10, ప్రభాతవార్తః** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కృషిచేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నంద్యాల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో (రాజ్‌టాకీస్) నందు ప్రజా దర్బార్‌లో పాల్గొన్నారు. ఈసందర ్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఫరూక్ ప్రతిఒక్కరిని అప్యాయంగా పలకరిస్తు వారి వద్ద నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. సమస్యల తీవ్రతను బట్టి అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి జాప్యంలేకుండా పరిష్కరించాలని అదేశించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల చెంతకే పాలనను తీసుకురావాలన్నద్దే మన ప్రభుత్వ సంకల్పమని ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. అర్జీదారులకు సత్వర న్యాయం జరిగేలా చూడడమే మాప్రాధాన్యత అన్నారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ పక్షాన నిరంతరం అందుబాటులో ఉంటామని హామి ఇచ్చారు.



# నగరపాలక సంస్థ స్పెషల్ అఫీసర్‌గా జిల్లా కలెక్టర్

**కర్నూలు మున్సిపల్, మార్చి 10, ప్రభాతవార్తః** కర్నూలు నగర పాలక సంస్థ స్పెషల్ అఫీసర్‌గా జిల్లా కలెక్టర్ ఏ సిరి నియమితులైనట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. నంద్యాల జిల్లా నందికొట్కూరు పురపాలక సంఘానికి స్పెషల్ అఫీసరుగా కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్‌ను నియమించినట్లు పేర్కొన్నారు.

# వైభవంగా సుంకులమ్మ దేవర ఉత్సవాలు

**క్రిష్ణగిరి,మార్చి10,ప్రభాతవార్త :** మండల పరిదిలోని బాపనదొడ్డి గ్రామంలో సుంకులమ్మదేవర ఉత్సవాలు మంగళవారం రోజు అత్యంత వైభవంగా జరిగాయి.దేవర ఉత్సవాలు మంగళవారం తెల్లవారుజామున ప్రారంభం అయినాయి.పెద్దమ్మ, సుంకులమ్మ అమ్మవార్లకు పూజాది అభిషేకాలు నిర్వహిం చారు.పంచామృతాలతో అభిషేకించిన అనంతరం నానావిధ పుష్పాలతో అలంకరించారు.మంగళవాయిద్యాల నడుమ సంగీతవాయిద్యాలు మ్రోగుచుండగా వేదబ్రహ్మణులు మంత్రోచ్ఛరణాలు నడుమ గుమ్మడికాయలను బలి సమర్పించారు.ఈ పూజల అనంతరం బో నాలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.పసుపు,కుంకుమ,సారె,చీర గాజులు సమ ర్పించి నారికేళాలది పుష్పాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో సందడి నెలకొన్నది బంధుమిత్రులు రాకతో గ్రామమంతా ఉత్సవాల సందడి నెలకొన్నది.ఈ ఉత్సవాల్లో భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమంను గ్రామపెద్దలు,ఉతవకమీటీ సభ్యులు నిర్వహించారు.



# మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ



**కర్నూలు, హాస్పిటల్ మార్చి 10: ప్రభాతవార్త :** మైనారిటీ మహిళలు తమ నైపుణ్యాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని న్యాయశాఖ మరియు మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. మంగళవారం ఉస్మానియా కాలేజీ సమీపంలోని టీజీవి షాదీఖానా హాల్లో మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 141 ఉషా బ్రాండెడ్ కుట్టు మిషన్లను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులను సద్వినియోగం చేసుకుంటే ముస్లిం మైనారిటీల అభివృద్ధి సాధ్యమని అన్నారు. పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి సబిహ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి నాయకుడు బాల తిమ్మారెడ్డి మృతి

## : నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె, మార్చి 10 ప్రభాతవార్త:** మండలంలోని కైప గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు బాల తిమ్మారెడ్డి (73) మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు కైప మురళీమోహన్ రెడ్డి, కర్నూలు సాదుల సత్యనారా యణ రెడ్డి, కైప సాదుల సత్యనారాయణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, లాయర్ భూపాల్ రెడ్డి, ఎస్. రమణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి రామ సుబ్బారెడ్డి సంకలాపురం శ్రీనివాసరెడ్డి, సుబ్బులక్ష్మి రెడ్డి, వడిశెల శేషశయన రెడ్డి, కైప ప్రతాప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ఇచ్చిన అల్పాహార విందులో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి



**కర్నూలు మార్చి 10 ప్రభాతవార్త ప్రతినిధి** ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఉదయం పలు రాష్ట్రాల ఎంపీలకు ఇచ్చిన అల్పాహార విందు లో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు గారు పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సి.పి రాధకృష్ణన్, మాజీ ప్రధాని హెచ్.డి దేవగౌడ, కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, జె.పి నడ్డా, నిర్మలా సీతారామన్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, హర్యానా, ఉత్తరప్రదేశ్ మరియు పంజాబ్ రాష్ట్రాలకు చెందిన ఎంపీ లు హాజరయ్యారు.. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా వివిధ రాష్ట్రాల ఎంపీలతో సమన్వయం పెంచుకోవడానికి రాష్ట్రపతి ఏర్పాటు చేసిన ఈ సంప్రదాయ విందు, రాజకీయాలకు అతీతంగా ఎంపీ ల మధ్య సఖ్యతను పెంపొందించేలా సాగింది...

# శ్రీ మూల పెద్దమ్మ జాతర గోడ పత్రికలను విడుదల చేసిన ఎమ్మెల్యే

**- ఎమ్మెల్యేను జాతరకు ఆహ్వానించిన ఆలయ చైర్మన్ రమణారెడ్డి, ఆలయ ఈవో హనుమంతరావు**

**గడివేముల, మార్చి 10, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ మూల పెదమ్మ అమ్మవారి జాతర సందర్భంగా మంగళవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంఇకొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి చేతులమీదుగా జాతర గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రమణారెడ్డి, ఆలయ అధికారి హనుమంతరావు, గడివేముల మాజీ సర్పంచ్, మాజీ జెడ్పీటీసీ సీనియర్ నాయకులు సీతారామిరెడ్డి, దేశం కృష్ణారెడ్డి, దేశం వెంకటేశ్వరరెడ్డి, దేశం నారాయణరెడ్డి, బిడుదూరి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, బిడుదూరి సతీష్‌కుమార్‌రెడ్డి, యాకూబువలి, నడిపి చిన్న నాగన్న తదితరులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూలపెద్దమ్మ జాతర వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

